క్లుప్తంగా

పరిహారం చెక్కులు పంపిణీ



చెక్కులు అందజేస్తున్న కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్‌టౌన్: గత సంవత్సరం విద్యు దాఘాతంతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల చొప్పున చెక్కులను జెడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు గురువారం ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. కాగజ్‌నగర్ పట్టణం లోని న్యూ కాలనీకి చెందిన మహమ్మద్ అహ్మద్ అలీ, కాగజ్‌నగర్ మండలం కోసిని గ్రామానికి చెందిన ఆదే విష్ణు గత సంవత్సరం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెం దారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ బాబా తదితరులు ఉన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవి

తిర్యాణి: విపత్తు సమయంలో ఎలాంటి ప్రమా దాలు చోటు చేసుకోకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి అన్నారు. విపత్తు సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై గురు వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యా లయంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పం చులు, ఆదివాసీ సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వాగులు ఉప్పొంగుతున్న సమ యంలో గ్రామాల్లో అధికారులు అందుబాటు లో ఉండి ప్రజలు వాగులు దాటకుండా చూడా లన్నారు. జెడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, సర్పం చుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గుణవంత్‌రావు, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో జావిద్ పాల్గొన్నారు.

పంట మార్పిడితో దిగుబడి



మిరప నారుమడులు పరిశీలిస్తున్న ఏవో

కౌటాల: రైతులు పంటలు మార్పిడి చేస్తేనే అధిక దిగుబడులు సాధిస్తారని మండల వ్యవ సాయాధికారి పాలకుర్తి రాజేశ్ అన్నారు. గురు వారం మండలంలోని తాటిపల్లి గ్రామ శివారు లోని మిరప నారుమడులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ఒకే రకమైన పంటలు కాకుండా పంట మార్పిడి చేయాల న్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మిరప నారు మడులకు వేరుకుళ్లు, ఆకుపచ్చ తెగులు సోకే అవకాశం ఉందన్నారు. తెగులు నివార ణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు, ఒక లీటర్ నీటిలో కలిపి నేలను తడిచేలా నారుపై పిచికారీ చేయాలని సూచించారు. ఏఈవో ఘనశ్యామ్, రైతులు ఉన్నారు.

6 నుంచి ఉచిత శిక్షణ

కాగజ్‌నగర్‌టౌన్: కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి కాగజ్‌నగర్‌లో టెట్, టీఆర్టీ ఉచిత శిక్షణ నిర్వహించనున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు మామిడిపల్లి రాధాకృష్ణ, పూర్ణచం దర్ రావు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ నిర్వ హిస్తామన్నారు.

సాక్షి సినిమాలు

ఆసిఫాబాద్
కుమురంభీం : బ్రో
కాగజ్‌నగర్
వెంకటరమణ : బ్రో
- ఆసిఫాబాద్‌అర్బన్

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాటా	రూ.200
సిమ్లామిర్చి	80
దోసకాయ	60
చామగడ్డ	80
వంకాయ	60
బీరకాయ	100
కాకరకాయ	80
బెండకాయ	60
అలసంద	60
దొండకాయ	80
పచ్చిమిర్చి	100
పాలకూర	60
సోరకాయ	60
చిక్కుడు కాయ	100
గోబి(పూల్)	100
క్యాబేజి	60

-ఆసిఫాబాద్‌అర్బన్

వాగు ఉప్పొంగె.. వంతెన లేకుండె!



ప్రమాదకరంగా లక్మాపూర్ వాగు దాటుతున్న ప్రజలు

- తగ్గని వరద ఉధృతి
- ప్రమాదకరంగా వాగులు, వంకలు దాటుతున్న ప్రజలు
- అసంపూర్తిగా వంతెనల నిర్మాణ పనులు
- ఇబ్బందులు పడుతున్న మండలవాసులు

కెరమెరి: కొన్ని రోజుల నుంచి వానలు శాంతించినా వరద ఉధృతి మాత్రం తగ్గడం లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాగులు దాటుతు న్నారు. జిల్లాలో వానలు పడుకున్నా ఎగువ మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు మండలంలోని వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీం తో ఇతర గ్రామాలకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బంది లు పడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో ప్యాంటు, చొక్కా విప్పి, చెప్పులు, ఇతర వస్తువులు చేతుల్లో పట్టుకుని ప్రమాదకరంగా వాగులు దాటుతున్నారు. రోగులు, బాలింతలు, గర్భిణులు, విద్యార్థుల కష్టా లు వర్ణనాతీతంగా ఉన్నాయి. మండలంలోని లక్మా పూర్, అనార్‌పల్లి వాగు ఉధృతి వల్ల సమీప గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు.



అసంపూర్తిగా లక్మాపూర్ వంతెన నిర్మాణ పనులు

వాగు దాటలేక తిప్పలు



ప్రస్తుతం వాగులో ఉన్న నీరు హెచ్చుత గ్గులవుతుంది. దీంతో వాగు దాటలేక ఇబ్బం దులు పడుతున్నాం. ఏటా వర్షాకాలంలో తిప్పలు పడుతున్నా అధికారులు, ప్రజాప్ర తినిధులు పట్టించుకోవడం లేదు. త్వరగా వంతెన పనులు పూర్తి చేయాలి.

– రాథోడ్ రవినాయక్, లక్మాపూర్

పూర్తి కాని వంతెనలు..

మండలంలోని లక్మాపూర్ వాగుపై నిర్మిస్తున్న వంతె నను 2016లో రూ.3 కోట్లతో ప్రారంభించారు. 2017లో పూర్తి కావాల్సిన వంతెన పిల్లర్లతో ఆగిపో యింది. ముగ్గురు గుత్తేదారులు మారినా ఫలితం లేకుండా పోయింది. అనార్‌పల్లి వాగుపై 2016లో రూ.5 కోట్ల నిధులతో ప్రారంభమైన వంతెన పను లు 2018కి పూర్తి కావాల్సి ఉన్నా ఇప్పటి వరకు పూర్తి కాలేదు. ఈ రెండు వంతెనల పనులు అసంపూర్తిగా మిగలడంతో మండల వాసులు ఇబ్బందులు పడు తున్నారు. కరంజివాడ, బోరిలాల్‌గూడ, జన్కాపూర్ తదితర గ్రామాల ప్రజలు కెరమెరికి రావాలంటే అనార్‌పల్లి నుంచి రావాల్సి ఉంటుంది. వాగు ఉ ప్పొంగి ప్రవహిస్తుండడంతో ప్రమాదకరంగా వాగు దాటుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

వాంకిడి: మండలంలోని వాంకిడి, చిచ్‌పల్లి గ్రామా ల్లో సీజనల్ వ్యాధులపై సమాచార పౌర సంబం ధాల శాఖ జిల్లా అధికారి మాదంసెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గురువారం కళాజాత కార్యక్రమం నిర్వ హించారు. సంపూర్ణ పారిశుధ్యం, వ్యక్తిగత పరిశు భ్రత, వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందే తీరుపై కళాకారులు ఆట పాటలతో అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఉప్రె వినయ్, హెచ్‌ఈవో రవిదాస్, కళాజాత సభ్యులు గొడిసెల బాపు, రాంటెంకి రాజా, తిరుపతి, మారుతి, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రలు పంపిణీ



కెరమెరి: విద్యార్థులకు మాత్రలు వేస్తున్న వినోద్‌కుమార్

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివార ణ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు పెం చికల్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నేహా ఆధ్వర్యంలో గురువారం అల్బెండజోల్ మాత్ర లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ నులిపురు గులు నివారించడానికి 1 నుంచి 19 సంవత్సరాలు వయస్సు కలిగిన వారు మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఈనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మాత్రలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్యసి బ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కెరమెరి: మండలంలోని 98 పాఠశాలలతో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, 84 అంగన్‌వాడీ కేం ద్రాల్లో గురువారం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి వినోద్ కుమార్ తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 11,322 మంది విద్యా ర్థులు, చిన్నారులు ఉండగా, 11,007 మందికి మాత్రలు అందించినట్లు పేర్కొన్నారు. ఆయన వెం ట ఫార్మసిస్ట్ ఖలీల్ హుస్సేనీ ఉన్నారు.

లేతన్‌గూడ పాఠశాలలో..

రెబ్బెన: మండలంలోని లేతన్‌గూడ ప్రభుత్వ పాఠశా లలో గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం రవికుమార్, సర్పంచ్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యా యులు సాయికృష్ణ, జనార్దన్, అంగన్‌వాడీ టీచర్ తిరుపతమ్మ, ఆశ కార్యకర్త అనిత పాల్గొన్నారు.

కౌటాల: పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయిం చాలని టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీల్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లలపై నులి పురుగులు, ఏలికపాములు, కొంకి పురుగుల ప్రభావం అధికం గా ఉంటుందని తెలిపారు. నులి పురుగుల నిర్మూల నకు వైద్య సిబ్బంది 19 ఏళ్లలోపు పిల్లలకు మాత్రలు వేయాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యా ధికారి నవత, ఉపాధ్యాయులు రమేశ్, రాంచందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పెంచికల్‌పేట్‌లో..

పశువులకు వ్యాధి నివారణ టీకాలు



పశువుకు టీకా వేస్తున్న పశువైద్యాధికారి

దహెగాం: మండల కేంద్రంలోని పశువులకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువై ద్యాధికారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో 302 పశువులకు టీకాలు వేశామన్నారు. మండలం లోని అన్ని గ్రామాల్లో ఈనెల 30 వరకు టీకాల పం పిణీ కొనసాగుతుందన్నారు. రైతులు తప్పనిసరిగా పశువులకు టీకాలు వేయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రశాంత్, నాయకులు సంతోష్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన



తిర్యాణి: ఆందోళన చేస్తున్న పంచాయతీ కార్మికులు

తిర్యాణి: గ్రామపంచాయతీల్లోని కార్మికుల సమస్య లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎం పీపీ మర్సుకోల శ్రీదేవికి డిమాండ్లతో కూడిన విన తిపత్రం అందజేశారు. కార్మిక సంఘం జేఏసీ గౌరవ అధ్యక్షుడు సుద్దాల తిరుపతి, కార్మికులు జంగు, శ్రీను తదితరులు ఉన్నారు.

కౌటాల: జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 29వ రోజు కొనసాగింది. ఈ సందర్భం గా కార్మికులు వేప చెట్టు ఆకులు తిని నిరసన వ్యక్తం చేశారు. కార్మికులు మోరేశ్వర్, నాగేశ్, దేవాజీ, ప్రశాంత్‌రావు, కరుణాకర్ పాల్గొన్నారు.

రెబ్బెన: తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టిన పంచాయతీ కార్మికులు గురువారం సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో భిక్షాటన చేసి తమ నిరసన తెలిపారు. పంచాయతీ కార్మిక సం ఘాల జేఏసీ నాయకులు ఉపేందర్, సుధాకర్, రమేశ్, వెంకటి, దేవాజీ, బాబాజీ, ప్రకాష్, సునీల్, లాలు, సత్యనారాయణ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సీటీబయూ జిల్లా ఉపాధ్యక్షుడు ముంజం ఆనంద్‌కుమార్, రమేశ్, కుమార్, సంతోష్, సాం బయ్య, జనార్దన్, ధర్మయ్య, సారయ్య, సంధ్యా రాణి, పావని, కమల, భాగ్య పాల్గొన్నారు.

కెరమెరి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యా లయం సమీపంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె గురువారం 29వ రోజుకి చేరు కుంది. సమ్మెలో చిన్నారులు సైతం పాల్గొన్నారు. వెంకటేశ్, రాందాస్, నరేశ్, శంకర్, మల్లేశ్, సం తోష్, శ్రీనివాస్, స్వామి, నగేశ్, వాసుదేవ్, భీంరావు సిబ్బంది ఉన్నారు.

పరామర్శ

బెజ్జూర్: మండలంలోని మద్దిగూడ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త గెడెం నం దారం తండ్రి గెడెం రాములు బుధవారం సాయంత్రం మృతిచెందగా గురువారం కోనేరు వంశీకృష్ణ ఆయన పార్థీవదేహానికి నివాళుల ర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల కోఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిడాం సకారాం, సర్పంచ్ సంతోష్, పాల్గొన్నారు.

చిన్నారులకు మ్యాట్స్ పంపిణీ



మ్యాట్స్ పంపిణీ చేస్తున్న సర్పంచ్

నార్నూర్: జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారు లకు సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వరావు గురు వారం మ్యాట్స్ పంపిణీ చేశారు. ఆమె మాట్లా డుతూ పిల్లలు కింద కూర్చోకుండా మ్యాట్స్ పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్ కొడప నెత్తుబాయి, వైద్య సిబ్బంది హం స, జల్పత్, ఆశ కార్యకర్త చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

సోనాపూర్ వద్ద బొగ్గు లారీల అడ్డగింత



లారీలు అడ్డుకుంటున్న గ్రామస్తులు

రెబ్బెన(ఆసిఫాబాద్): బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓసీపీకి వెళ్లే మార్గంలో సోనాపూర్ వద్ద గురువారం గ్రామస్తులు బొగ్గు లారీలను అడ్డు కున్నారు. గ్రామానికి చెందిన భీంపటేల్ ఉదయం ఆవులను మేత కోసం వదలగా, అతివేగంతో వచ్చిన బొగ్గు లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మూడు ఆవులు తీవ్రంగా గాయప డ్డాయి. ఆగ్రహించిన గ్రామస్తులు లారీలను అడ్డుకుని పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ బొగ్గు టిప్పర్లు మితిమీరిన వేగంతో నడుపుతుండటం తో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సింగరేణి యాజమాన్యం సైతం పట్టింపు లేన ట్లుగా వ్యవహరిస్తుండటంతో రోడ్డుపైకి రావాలంటేనే భయంగా ఉంటుందన్నారు. పరిహారం అందించే వరకు లారీలను కదల నిచ్చేది లేదని స్పష్టం చేశారు. సమాచారం అం దుకున్న లారీ ఓనర్ సంఘటన స్థలానికి వచ్చి గాయపడిన పశువులకు పరిహారం అందించ డంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

ఇన్‌స్పైర్ నామినేషన్‌పై అవగాహన



దహెగాం: మాట్లాడుతున్న మధుకర్

దహెగాం: మండలంలోని అన్ని ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ పాఠశాలల్లోని సైన్స్, గణితం ఉపా ధ్యాయులకు గురువారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌స్పైర్ నామినేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. జిల్లా సైన్స్ అధికారి మధుకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇన్ స్పైర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ పాఠశాల నుంచి ఐదు నామినేషన్లను ఈనెల 7 లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎన్‌వో భరత్‌కుమార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల, రిసోర్స్ పర్సన్ తిరుపతయ్య ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌స్పైర్ ప్రాజెక్టులపై జిల్లా సైన్స్ అధికారి మధుకర్ గురువారం ఉపాధ్యాయు లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల్లో ఎంపికైన ఒక్కో ప్రాజె క్టుకు రూ.10 వేలు ప్రోత్సాహకం అందజేస్తార న్నారు. రిసోర్స్ పర్సన్స్ తిరుపతయ్య, లక్ష్మణ్, హెచ్‌ఎంలు భానుప్రకాష్, శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



దహెగాం: మాట్లాడుతున్న అంగన్‌వాడీ కార్యకర్త



కాగజ్‌నగర్‌రూరల్: మాట్లాడుతున్న సీడీపీవో

దహెగాం: మండలంలోని ఒడ్డుగూడలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త అనిత మాట్లా డుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టిం చాలన్నారు. గర్భిణులు, బాలింతలు పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ అమ్మక్క, ఆశ కార్యకర్త కవిత పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు

కాగజ్‌నగర్‌రూరల్: తల్లిపాల వారోత్సవాల సంద ర్భంగా మండలంలోని బురదగూడ అంగన్‌వాడీ కేం ద్రంలో గురువారం గర్భిణులకు సీమంతాలు నిర్వ హించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీడీపీవో సురేఖ మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయుడు భిక్షపతి, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కెరమెరి: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



కాగజ్‌నగర్‌రూరల్: క్షీరాభిషేకం చేస్తున్న కృష్ణారావు

కెరమెరి: రైతు రుణమాఫీ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటన చేసిన నేపథ్యంలో గురువారం మండల కేం ద్రంలో ఆయన చిత్రపటానికి ఎంపీపీ పెందోర్ మోతీరాం, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సాంగ్వి సర్పంచ్ జగన్నాథ్ రావు, ఎంపీటీసీ సకారాం, ఉపసర్పంచ్‌లు నిసార్, రిజ్వాన్, నాయకులు ఉత్తం, భీంరావు, రాజయ్య, సాయి తదితరులు ఉన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల కష్టం తెలిసిన నాయకుడన్నారు. పీఏసీఎస్ చైర్మన్ జబోరె పెంటు, సరాండి సర్పంచ్ కమలాకర్, పార్టీ నాయకులు అశోక్, సదాశివ్, బబ్లూ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్: రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో గురువారం పట్టణంలోని వ్యవ సాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట జెడ్పీ వైస్‌చైర్మన్ కృష్ణారావు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, మాజీ జెడ్పీటీసీ మౌల్కార్ లక్ష్మణ్, మండల కోఆప్షన్ సభ్యులు బాబా, నాయకులు పిర్సింగుల పోచయ్య, రాజన్న, కిషన్, ధన్‌రాజ్, నాగేందర్, శ్రీకాంత్, ఉమాకాంత్ పాల్గొన్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్: ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ చేశారని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు సిడాం సకారాం అన్నారు. గురువారం మం డల కేంద్రంలో రైతులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. మండల కోఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, ఉప సర్పంచ్ రాజేష్, ఎం పీటీసీ శ్రీను, శేఖర్ నాయకులు పాల్గొన్నారు.

పేరుకుపోయిన చెత్త



తిర్యాణి: గ్రామపంచాయతీ కార్మికులు గత 29 రోజులుగా విధులకు దూరంగా ఉండటంతో గ్రామా ల్లో ఎక్కడిచెత్త అక్కడే పేరుకుపోయింది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. దోమలు వృద్ధి చెంది వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉం దని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

రెబ్బెన: ఏరియాలోని ఉద్యోగు లు పరిసరాలను నిత్యం పరిశు భ్రంగా ఉంచుకోవాలని పర్స నల్ మేనేజర్ లక్ష్మణరావు అన్నారు. బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రవిప్రసాద్ సూచన మేరకు గురువారం గోలేటిలోని వారసంత, సింగ రేణి హౌస్కూల్, కార్మిక కాలనీలలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో చెత్తాచెదారంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించి శుభ్రం చేశారు. అనంతరం పారిశుధ్య సిబ్బందికి హ్యాండ్‌వాష్, సబ్బులు పంపిణీ చేశారు.